జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం 20 జూన్ 2026 ◆ పేజీలు : 6





# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు



**గద్వాల జూన్19(ప్రజాజ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లాలో జూన్ 21న నిర్వహించనున్న నీట్(యుజి)–2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గద్వాల పట్టణంలో భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్)–2023 సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా,శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.పరీక్ష రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.సెక్షన్ 163 ప్రకారం

మిగతా 2 లో...





- రాష్ట్ర సి సి ఎల్ కమిషనర్ లోకేష్ కుమార్
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

# నక్ష సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ : జూన్ 19 (ప్రజా జ్యోతి)** నక్ష సర్వే,సాదా బైనామా దరఖాస్తులు,భూభారతి లో పెండింగ్ వినతులు,రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టనున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నక్ష సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధతతో పనిచేస్తుందని గ్రామాలు,మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సాధించి,సర్వే అవసరమైన పరికరాలు, సాంకేతిక సామగ్రి,ఇతర వసతులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా సమకూర్చుకునే చర్యలు తీసుకుంటామని,సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారమయ్యేలా

మిగతా 2 లో...

# రైతు సంతోషంగా ఉంటే... రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది



**గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే.. పాడి రైతులకు కష్టాలు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పాడి రైతులకు ఇన్సెంటివ్ ఇచ్చిన ఘనత మాదే**

**తెలంగాణకు కోటి ఎకరాల మాగానిగా మార్చడమే లక్ష్యం**

- **ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**అచ్చంపేట జూన్ 19 (ప్రజా జ్యోతి):** దేశంలో కానీ రాష్ట్రంలో కానీ పల్లెల్లో కానీ రైతులు సంతోషంగా ఉంటేనే... రాష్ట్రం గాని దేశం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని అంగి రేకుల ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ, ఆధ్వర్యంలో నిర్వహించిన, పాడి రైతుల అవగాహన సదస్సు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఈ సందర్భంగా పాడి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణను కోటి ఎకరాల మగానిగా మార్చడమే కాకుండా ప్రతి రైతు ఇంట పాడి పసిడి పంటలతో సంపద నింపడమే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మిగతా 2 లో...

# విద్యా పథకాలు ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో)** జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా విజయ లక్ష్మి ని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా వ్యవస్థ అభివృద్ధి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల శ్రేయస్సు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడం, ఉపాధ్యాయుల సమన్వయంతో బోధనను మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు శాతం పెంపు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని

మిగతా 2 లో...

# జీపీడీపీ రూపకల్పనను సమర్థవంతంగా నిర్వహించాలి

- అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యాచరణ రూపొందించాలి
- గ్రామాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కీలకంగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : జూన్ 19 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జీపీడీపీ–గ్రామ్ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని, గ్రామ ప్రజల అవసరాలు,స్థానిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులను,భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని జీపీడీపీ ప్రణాళికలను సిద్ధం చేయాలని



మిగతా 2 లో...

## రైతు సంతోషంగా ఉంటే... రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది



(మొదటి పేజీ తరువాయి... )

ఆశయం అన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను దేశంలోనే అగ్ర గ్రామీణ నిలిచే విధంగా పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించడమే తమ అభిమతం అన్నారు. గత ప్రభుత్వం పాడి రైతులపై వివక్ష చూపినందుకే తెలంగాణలో పాడి రైతులు అభివృద్ధికి నోచుకోలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాడి రైతులకు అన్ని వసతులు కల్పిస్తూ ప్రతి లీటర్కు ఇన్సెంటివ్ ఇప్పించిన ఘనత తమ ప్రభుత్వం ది అన్నారు. సహకార సంఘాల ద్వారా పాడి రైతులకు గరిష్ట లాభాలు అర్జించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ పాలసీతలికరణ స్టేట్ ప్రెసిడెంట్ అమిత్ రెడ్డి, నరసయ్య యాదవ్, స్థానిక నాయకులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా పథకాలు ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా విద్యాశాఖ సమన్వయంతో పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలు ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేయాలని, ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, అందుకోసం అధికారులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి... )

పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధమని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు.అలాగే మైకులు,డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై పూర్తి నిషేధం విధించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఆటంకం కలగకుండా పరీక్ష సమయాల్లో ఇంటర్నెట్ సెంటర్లు,జిరాక్స్ కేంద్రాలు,స్టేషనరీ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా,అవన్నీ గద్వాల పట్టణ పరిధిలోనే ఉన్నాయని తెలిపారు.ప్రతి కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు,పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు,నిఘా బృందాల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వివరించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నక్ష సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

జిల్లాలో చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని,నక్ష సర్వే,సాదా బైనామా దరఖాస్తులు,భూభారతి వినతులు,రెవెన్యూ సదస్సులలో ఫిర్యాదులు, భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి అధికారులకు స్పష్టమైన మరింత కఠినమైన ఆదేశాలు జారీ చేసామని ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడం రెవెన్యూ శాఖ ప్రధాన లక్ష్యంగా జిల్లాలో జిల్లా రెవిన్యూ యంత్రాంగం కృషి చేయనున్నట్లు తెలిపారు.

# జీపీడీపీ రూపకల్పనను సమర్థవంతంగా నిర్వహించాలి





(మొదటి పేజీ తరువాయి... )

కలెక్టర్ సూచించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి వద్దగల తేజ కన్వెన్షన్ లో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ యాక్షన్ ప్లాన్ 2026-27 రూపకల్పనపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీఓలకు ఒక రోజు శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి జీపీడీపీ ఒక కీలక సాధనమని,గ్రామ స్థాయిలో ప్రజల అభిప్రాయాలు,సూచనలు,అవసరాల ఆధారంగా రూపొందించే ప్రణాళికల ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు,అవసరాలు,అభివృద్ధి ప్రతిపాదనలను సేకరించాలన్నారు. జిల్లాలోని చాలామంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు పనితీరును మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని,కార్యదర్శుల ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్వర్తించాలని,ఎంపీడీవోలు విధులను నిబద్ధతతో వ్యవహరించాలని, తమ పరిధిలోని పంచాయతీ కార్య దర్శులు నిర్వర్తించే అంశాలపై పర్యవేక్షణలో కఠినంగా వ్యవహరించి తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ,అంతర్గత సీసీ రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు, విద్యా సదుపాయాలు,ఆరోగ్య సేవలు, అంగన్‌వాడీ కేంద్రాలు,పర్యావరణ పరిరక్షణ, హరితహారం, ఉపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారత, యువత అభి వృద్ధి వంటి అంశాలకు జీపీడీపీలో ప్రాధాన్యత కల్పించాలని,ముఖ్యంగా వెనుకబడిన గ్రామాలు,గిరిజన తండాలు, మారుమూల గ్రామ ప్రాంతాల్లోని పంచాయతీలకు ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణ రూపొందించాలని,గ్రామాల్లో మౌలిక వసతుల లోటుపాట్లను గుర్తించి,పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, గ్రామ స్థాయి అవసరాలను జిల్లా ప్రణాళికలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. జీపీడీపీ రూపకల్పనలో ప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్య దర్శులు, మహిళా సంఘాలు ,రైతు సంఘాలు,యువజన సంఘాలు ,స్వచ్ఛంద సంస్థలు ,గ్రామ కమిటీల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని, గ్రామ ప్రజల సహకారంతో రూపొందించే ప్రణాళికలు మరింత ఫలవంతంగా ఉంటాయని అన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పథకాలను జీపీడీపీతో అనుసంధానం చేసి నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ఉపాధి హామీ పథకం,15వ, ఆర్థిక సంఘం నిధులు,స్వచ్ఛ భారత్ మిషన్,జల్ జీవన్ మిషన్,వన మహోత్సవం,రహదారుల అభివృద్ధి తదితర పథకాలతో చేపట్టే పనులను జీపీడీపీ ప్రణాళికలో పొందుపరచాలని ప్రణాళికల రూపకల్పనలో ప్రస్తుత అవసరాలకే కాకుండా రాబోయే ఐదు/పది సంవత్సరాల అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలని,గ్రామాల సామాజిక,ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జీపీడీపీ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, రూపొందించిన ప్రణాళికలను నాణ్యతతో సిద్ధం చేయాలని, గ్రామ పంచాయతీలో రూపొందించిన ప్రణాళికలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అభివృద్ధి అమలులో పారదర్శకత,జవాబుదారీతనం పాటించాలని, పంచాయితీల్లో ఉన్న వనరులతోనే గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టా లని అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులు,పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- - మహిళా న్యాయస్థానం తీర్పు
- - రూ.5,000 జరిమానా విధింపు

**మహబూబ్ నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ మహిళా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం, బాధితురాలు టైలరింగ్ నేర్చుకునే సమయంలో నిందితుడు అతినమోని వెంకటయ్యతో పరిచయం ఏర్పడింది. వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్న నిందితుడు, అనంతరం పెళ్లికి నిరాకరించడంతో పాటు ఆమె ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు హన్వాడ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం.170/2023 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో విచారణ అనంతరం మహిళా న్యాయస్థానం మరియు నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి మొహద్ అఫ్రోజ్ అఖ్తర్ నిందితుడిని దోషిగా నిర్ధారించారు. నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తులో మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి. స్వామిగౌడ్, హన్వాడ ఎస్ ఐ కె. రవి, ప్రస్తుత ఎస్ హెచ్ వో కె. వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. బాలస్వామి, కోర్టు లైజన్ అధికారి హెచ్ సీ ఎం. విజయ్ కుమార్, హెచ్ జీ రమేష్, సీడీఓ సి. రఘు సమన్వయంతో కేసు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి, మాట్లాడుతూ, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది, కోర్టు లైజన్ అధికారులు, సంబంధిత సిబ్బందిని అభినందించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.

## జడ్చర్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



**జడ్చర్ల, జూన్ 19 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధి 56వ జన్మదిన వేడుకలను జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల శాసనసభ్యుడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీని త్యాగాలకు వారసుడు, ప్రజాస్వామ్య ప్రేమికుడు, జనగణ సేవకుడు, భావి భారత నాయకుడిగా అభివర్ణిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు, మాజీ కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, రమేష్, గుండు ఉమాదేవి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంటా వంశీధర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ రెడ్డి, చంద్రమౌళి, తుంగ రఘు, బాదేపల్లి మార్కెట్ డైరెక్టర్ కాజా అలీముద్దీన్, ఎర్ర ఆనంద్, బత్తుల బాలు, మల్లికార్జున్, చాగంటి రఘు, బాల నరసింహులు, ఆఫీజ్, అంజి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నకేశవులు, చర్లపల్లి వెంకటరమణ, హన్మగళ్ల వెంకటేష్, కొంగలి ప్రశాంత్, కృష్ణారావు, నక్క రాఘవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరితో ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఉత్సాహభరిత వాతావరణంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల జూన్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో కొనసాగుతున్న వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి నెట్టెంపాడు,గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో భూసేకరణ ప్రక్రియ ఆలస్యం కావడంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని తెలిపారు.భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ,సర్వే,ఇరిగేషన్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గట్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్, సమాంతర కాలువల నిర్మాణానికి అవసరమైన మిగిలిన భూములను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు.నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని వివిధ ప్యాకేజీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న 541 ఎకరాల్లో గత 15 రోజుల్లో 56 ఎకరాలకు ప్రాథమిక ప్రకటన(ప్రిలిమినరీ డిక్లరేషన్)జారీ చేసినందున, మిగిలిన భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.భూసేకరణ విషయంలో రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే సంబంధిత గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించి,ప్రాజెక్టుల అవసరం,ప్రజా ప్రయోజనాలను వివరించి వారిని ఒప్పించాలని అధికారులకు సూచించారు.ఇకపై ప్రతి శుక్రవారం జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని, అధికారులు ఎప్పటికప్పుడు పురోగతి సాధించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అనంతరం మండలాల వారీగా వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన భూసేకరణ అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఆర్డీవో శ్రీనివాస రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్‌కుమార్,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈలు సంజీవ్ ప్రసాద్,శ్రీనివాసులు,ఇతర ఇంజినీర్లు,ఆయా మండలాల తహసీల్దార్లు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలి

- ఎస్సీ కాలనీలోని మట్టి ఇళ్లకు రక్షణ కల్పించాలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కొంకల భీమన్న మాదిగ





**గద్వాల జూన్19(ప్రజా జ్యోతి ):** తుమ్మిళ్ల గ్రామం నుంచి ట్రిప్పర్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కొంకల భీమన్న మాదిగ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తుమ్మిళ్ల గ్రామం నుంచి ప్రతిరోజూ అధిక లోడుతో ట్రిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపించారు.ఈ వాహనాలు కొంకల గ్రామం మీదుగా,ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని ఇరుకైన రహదారుల గుండా అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని తెలిపారు.దీంతో కాలనీలోని నిరుపేదల మట్టి ఇళ్లు తీవ్ర ప్రకంపనలకు గురవుతున్నాయని,గోడలకు పగుళ్లు ఏర్పడి ఎప్పుడు కూలిపోతాయోననే భయాందోళనలో ప్రజలు జీవిస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా ట్రిప్పర్ల రాకపోకల కారణంగా ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళితో వృద్ధులు,చిన్నారులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందువల్ల తుమ్మిళ్ల గ్రామం నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని,అధిక లోడుతో నిబంధనలు ఉల్లంఘిస్తూ తిరుగుతున్న ట్రిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ కాలనీలోని మట్టి ఇళ్లకు రక్షణ కల్పించి,ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమస్యపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని కొంకల భీమన్న మాదిగ విజ్ఞప్తి చేశారు.

## మీ ఓటు మీ బాధ్యత

- ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ
- ఎస్ ఐ ఆర్ 2026 సవరణ
- గ్రామ బూతు లెవెల్ ఆఫీసర్స్
- బి ఎల్ ఓ . బి ఎల్ ఎ.
- కొల్లాపూర్ అసెంబ్లీ కాంసెన్సీ 185
- కొల్లాపూర్ డివిజన్ ఆర్డీవో బాన్సీ లాల్



**కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి** ఓటర్ జాబితాలలో మీ వివరాలను అప్డేట్ చేసుకోండి పటిష్టమైన ఓటర్ల జాబితా తయారుకి సహకరించండి ఓటర్ జాబితా అవగాహన సదస్సుకు కొల్లాపూర్ డివిజన్ ఆర్డిఓ అధికారి బాన్సీ లాల్.భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ జాబితాలో చేర్చే విధముగా ఓటర్ అనర్హులైన జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25 స్పెషల్ ఇంటినేషు రివిజన్ ఎస్ ఐ ఆర్ ను బి ఎల్ ఓ. బి ఎల్ ఎ అవగాహన సదస్సు, కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న వాసవి ఫంక్షన్ హాల్ లో మండలంలో ఉన్న గ్రామాల బూత్ లెవెల్ ఆఫీసర్ లు బిఎల్ఎ బిఎల్ఓ ఆఫీసర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్డిఓ బాన్సీ లాల్. ఏ న్యూమొరేషన్ ఫారం జూన్ 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓ లు గ్రామాలలో టౌన్ లో ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఏన్యూ మోరేషన్ ఫారం ను పంపిణీ చేయాలని ఆర్డీవో బిఎల్ఓలకు వివరించారు ఓటరుకు సంబంధించినా ఫారం లు రంగం సిద్ధంగా ప్రభుత్వం చేసిందని ఆర్డిఓ మాట్లాడారు. బిఎల్ఓలు ప్రతి ఓటర్ దగ్గర ఏన్యూ మారేషన్ ఫారంను ఓటర్లకు వివరించి ఫిల్ అప్ చేసి ఆన్లైన్లో అప్లై చేసి డౌన్లోడ్ చేసి మళ్లీ జులై 24 లోపు అప్లోడ్ చేసి బి ఎల్ఓ లకు సమర్పించాలని అవగాహన సదస్సులో మాట్లాడిన ఆర్డిఓ బాన్సీ లాల్. 2020 సంవత్సరంలో నిర్వహించిన స్పెషల్ ఇంటర్నేషనల్ రివిజన్ జాబితాలోని మీ తల్లిదండ్రుల లేదా మీ గ్రౌండ్ పేరెంట్స్ యొక్క వివరాలను ఏన్యూ మరేషన్ ఫారం లో నింపవలసి ఉంటుంది. వివరాలకు ఆన్లైన్లో లాగిన్ అయ్యి వివరాలను ఓటరు తర్వాత పొందవచ్చును, ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ 2026 బూతులు లెవెల్ ఆఫీసర్లు బిఎల్ఓ లు సుప్రవేజర్ డిఎల్ఏ ల శిక్షణ అవగాహన సదస్సు లో ఓటర్ మార్పిడి ఓటర్ నమోదు ఓటరు ఒక ఊరు నుండి ఇంకొక ఊరికి డెలివరీ విషయం పైన ఓటర్లకు అవగాహన కల్పించాలని అవగాహన సదస్సులో ఆర్డీవో బాన్సీ లాల్ ప్రసంగం. కార్యక్రమంలో. కొల్లాపూర్ ఎమ్మార్వో డిప్యూటీ ఎమ్మార్వో బిఎల్ఓ.బి ఎల్ఏ. ఆల్ పార్టీల బూతు లెవెల్ ఆఫీసర్.తదితరులు పాల్గొన్నారు.

## పండగ సాయన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ వైద్యులు పగిడాల శ్రీనివాస్



**కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పండగ సాయన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పండగ సాయన్న విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, విగ్రహ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు పండగ సాయన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్న.ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి** దేశ ప్రజల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం యువత భవిష్యత్తు కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త దగ్గర అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు మాట్లాడుతూ.ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు పేదల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తున్న రాహుల్ గాంధీ 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పైన ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంటులో గలమెత్తి ప్రజల సమస్యలను పరిష్కారం చేసిన నాయకుడు అంటే రాహుల్ గాంధీ. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషి చేస్తున్న నాయకుడే రాహుల్ గాంధీ, కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ టౌన్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు సర్పంచ్లు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4 వ మహాసభల్ని జయప్రదం చేయండి

- బి. బాలపీర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.



**కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం గెమ్య నాయక్ తండా లో ఉపాధి హామీ కూలీలకు దగ్గరికి వెళ్లి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు మహబూబ్నగర్ పట్టణంలో ఘనంగా ఈనెల 20 21 22 తేదీల్లో నిర్వహించబోతున్నాం. మహాసభలకు వ్యవసాయ కూలీలు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని సమయత్వం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నీరు గారు ఆయన ప్రభుత్వాన్ని తప్పుపట్టారు అందుకోసమే ఈనెల 20న జరగబోయే సభకి అత్యధికంగా వ్యవసాయ కార్మికులు హాజరై జయప్రదం చేయగలరని కోరారు ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ జాతీయ ఉపాధ్యక్షులు శివదాసన్ కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ జాతీయ నాయకులు తమ్మినేని వీరభద్రం రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు పి జయలక్ష్మి భూపాల్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్ రాములు తదితరులు మహాసభలకు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. మహబూబ్నగర్లో జరగబోయే మహాసభలో భవిష్యత్తులో వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణకై అనేక నిర్ణయాలు చేయబోతున్నాం అందుకోసమే ఉపాధి కూలీలు అందరూ హాజరు కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ఉపాధి కూలీలు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష, జరిమానా విధింపు

- దామరగిద్ద ఎస్ఐ నరేష్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 19 (ప్రజా జ్యోతి)**దామరగిద్ద మండలం కాన్కుర్తి గ్రామానికి చెందిన ఆశన్‌పల్లి నారాయణ అనే వ్యక్తి మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతుండగా దామరగిద్ద పోలీసులు వాహనాల తనిఖీలలో పట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో అతని శరీరంలో ఆల్కహాల్ మోతాదు 228 పర్సంటేజ్ నమోదైంది.ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎల్లప్ప కోర్టులో హాజరుపరచగా, కోస్గి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి–కమ్–జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి వద్లూరి సుస్మిత అతనికి ఒక రోజు సాధారణ జైలు శిక్షతో పాటు రూ.600 జరిమానా విధించినట్లు దామరగిద్ద ఎస్ఐ నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

# యువతకు ఆశాకిరణం రాహుల్ గాంధీ

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శిగా, యువతకు ఆశాకిరణంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిలిచారని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నగరంలోని గడియారం చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. 56 అడుగుల బర్త్‌డే కేక్‌ను అనాథ విద్యార్థులతో కలిసి కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం విద్యార్థులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. తదుపరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గత పన్నెండు సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న పాలనలో మధ్యతరగతి ప్రజల జీవితం కష్టాల్లోకి నెట్టబడిందని, దేశ ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని, నిరుద్యోగం పెరిగిందని, సామాన్య ప్రజలపై భారం అధికమైందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో దేశానికి దిశానిర్దేశం చేసే నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదిగారని అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం రాజకీయాలు చేసే అరుదైన నాయకుడు ఆయన అని కొనియాడారు. వ్యక్తిగత ఆశయాల కంటే పార్టీ, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన పాదయాత్రలు, పోరాటాలు, ప్రజలతో మమేకమైన తీరు ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేసిన నాయకుడు రాహుల్ గాంధీయేనని అన్నారు. ఈరోజు యువతలో ఆయనపై విశ్వాసం పెరుగుతోందని, భవిష్యత్తులో ప్రధానమంత్రిగా చూడాలని కోట్లాది మంది భారతీయులు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. దేశానికి నూతన దిశను చూపగల నాయకత్వం రాహుల్ గాంధీదేనని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామం నుంచి నగరం వరకు "గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించేందుకు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలి

- మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్
- బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



**కొడంగల్ /మహబూబ్ నగర్ జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** నారాయణపేట జిల్లా కొడంగల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను వి. శ్రీనివాస్ గౌడ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలోనూ పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కేసులు, వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తల సేవలు మరువలేనివని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో సాగుతోందని, దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటిగా నిలిచిందన్నారు.పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మించారని గుర్తు చేశారు. భూమి ఉన్నంతకాలం బీఆర్ఎస్ ప్రజలతోనే ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీల అమలులో విఫలమైందని ఆరోపించిన ఆయన, రైతు బంధు, రుణమాఫీ, పెన్షన్ల పెంపు, బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలు, గొల్ల–కురుమల అభివృద్ధి పథకాల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. రైతులు, మహిళలు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు, అత్యాచారాలు, పోక్సో కేసులు పెరుగుతున్నాయని, శాంతిభద్రతల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులు జానా రెడ్డి, జైపాల్ రెడ్డి వంటి వారు ముఖ్యమంత్రి కాలేకపోయారని, కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నందువల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శ్రీనివాస్ గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లాకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.పార్టీ కార్యకర్తలపై వేధింపులు, అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిలిపివేసి అభివృద్ధిపై దృష్టిసారించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశం

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో పారిశ్రామికవేత్తల అవగాహన, వెండర్ అభివృద్ధి కార్యక్రమం




**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఎస్సీ, ఎస్టీ యువత మరియు ఔత్సాహికులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) ఆధ్వర్యంలోని నేషనల్ ఎస్సీ–ఎస్టీ హబ్ (ఎన్ఎస్ఎస్‌హెచ్), డిక్కీ తెలంగాణ చాప్టర్ సంయుక్తంగా మహబూబ్‌నగర్ నగరంలోని శివం కన్వెన్షన్‌లో నిర్వహించిన "పారిశ్రామికవేత్తల అవగాహన మరియు ప్రత్యేక వెండర్ అభివృద్ధి కార్యక్రమం"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు వ్యాపార రంగంలో ఎదగడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సువర్ణావకాశమని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి సాధించడంతో పాటు దేశానికి పన్నులు చెల్లించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పారిశ్రామిక రంగంలో యువత ముందుకు రావడానికి అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత , డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా రెడ్డి, కార్పొరేటర్లు ఎంపీ ప్రవీణ్ కుమార్, పూజిత తదితరులు పాల్గొన్నారు. అలాగే నేషనల్ ఎస్సీ–ఎస్టీ హబ్ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హెడ్ ఎస్. సురేష్, డిక్కీ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు సీతారాం, నెక్స్ట్ జెన్ కోఆర్డినేటర్ అరుణ్, డిక్కీ తెలంగాణ బృంద సభ్యులు బాలరాజ్, ఇంద్రకాంత్, తిరుపతి కార్తీక్ హాజరయ్యారు. పరిశ్రమల రంగానికి చెందిన ప్రముఖ అధికారులు శుభదీప్ ఘోష్ (అడిషనల్ జనరల్ మేనేజర్, మిధాని), కిషన్ (డీజీఎం, మిధాని), హరికిషన్ (డీఎం, ఎన్ఎండీసీ), యాదయ్య (జనరల్ మేనేజర్, డీఐసీ), చంద్రశేఖర్ (ఎల్డీఎం, మహబూబ్‌నగర్), దశరథ్ (అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ), ప్రఫుల్ కుమార్ (మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తదితరులు పాల్గొని పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, వెండర్ అభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ బి. వెంకటయ్య, వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు నరసింహులు, ఎం. శివ నాయక్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు నిర్వాహకులను అభినందిస్తూ, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి డిక్కీ, నేషనల్ ఎస్సీ–ఎస్టీ హబ్ సంస్థలు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# సర్పంచ్ చేతుల మీదగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ 6 తరగతి నుండి 10 తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, మరియు నోట్బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సినటువంటి వసతులు కల్పిస్తున్నది కావున విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాలు లో ఉండాలని ఆకాంక్షించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి భాను ప్రకాష్ సర్పంచ్ కి పాఠశాల మౌలిక వసతుల కల్పనకై సహకరించాల్సిందిగా కోరడం జరిగింది,దానికి సర్పం చ్ పాఠశాల అన్ని విషయంలో నా వంతు సహాయకులు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును కలుగజేస్తాను అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు!

# కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపు

- జిల్లా ఎస్పీ జానకి
- దివిటిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దివిటిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను గుర్తించారు. సంబంధిత వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలను సమర్పించిన అనంతరం వాహనాలను తిరిగి తీసుకెళ్లవచ్చని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖతో ప్రజలు సత్సంబంధాలు కొనసాగిస్తూ, అనుమానాస్పద ఘటనలు లేదా వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే సమాజంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషి తోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

- జిల్లా ఎస్పీ డి. జానకి
- ప్రభుత్వ ఆసుపత్రి డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ



**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని డి–అడిక్షన్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యులతో సమావేశమై పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురై చికిత్స కోసం ఎంతమంది వస్తున్నారు, వారికి ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు, చికిత్స అనంతరం వారి ప్రవర్తనలో వస్తున్న మార్పులు, పునరావాస కార్యక్రమాల పురోగతి వంటి అంశాలపై వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అలాగే చికిత్స పొందుతున్న వ్యక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. వారికి అందుతున్న వైద్య సేవలు, కౌన్సెలింగ్ విధానం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై ఆరా తీశా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల బారిన పడిన వారిని నేరస్తులుగా కాకుండా సరైన చికిత్స, మార్గదర్శకత్వం అవసరమైన బాధితులుగా చూడాలని సూచించారు. సకాలంలో వైద్య చికిత్స, కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల మద్దతుతో వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర, డీఎస్పీ రమణారెడ్డి, సైకియాట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ రాజ్, ఆర్ఎంఓ డాక్టర్ దుర్గా, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ పాల్గొన్నారు.

## న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పోరాడుతున్న నేత రాహుల్ గాంధీ: సంజీవ్ ముదిరాజ్

- మహబూబ్‌నగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు



**మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )** న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ 56వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ చౌరస్తాలో 56 అడుగుల భారీ కేక్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత సంక్షేమం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ ఆలోచనలను ముందుకు తీసుకువెళ్తున్న నాయకుడిగా ఆయనను అభివర్ణించారు.భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయని పేర్కొన్నారు. యువత, రైతులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి దేశానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రెడ్‌క్రాస్ అనాథ పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితా రెడ్డి, జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు పాసుల రాజు, డీసీసీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలిక మృతి ఘటనలో వైద్యుడి సస్పెండ్



**గద్వాల జూన్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి ):** గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి ఇటీవల అపెండిసైటిస్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం వచ్చిన ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు (17) వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిందని కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వతంత్ర విచారణ కమిటీని నియమించారు.విచారణ చేసిన కమిటీ సభ్యులు నివేదికను ఈ నెల 13న కలెక్టర్ కు సమర్పించగా రీ ఎంక్వయిరీకై మెడికల్ ఎగ్జామినేషన్ డైరెక్టర్ కు పంపించడం జరిగింది.డైరెక్టర్ విచారణ అనంతరం వచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని బాలిక మృతి ఘటనకు కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ సర్జన్ డాక్టర్ మాలిమ్ అర్షద్ ను బాధ్యుడిగా నిర్ధారించి విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## టెండర్ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆరోపణ

- విచారణకు డిమాండ్





**గద్వాల జూన్ 19(ప్రజా జ్యోతి ):** గద్వాల మున్సిపాలిటీలో టెండర్ల నిర్వహణపై వివాదం నెలకొంది.మున్సిపల్ అధికారులు టెండర్ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.మున్సిపల్ కమిషనర్ నివాసంలోనే 117 టెండర్ ఫారాలు ఉంచి,వాటి పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించారని వారు పేర్కొన్నారు.టెండర్ ప్రక్రియలో పాల్గొనాల్సిన మున్సిపల్ సిబ్బంది,ఆర్వో,ఆర్ఐ తదితర అధికారులు కూడా కమిషనర్ నివాసంలోనే ఉండి విధులు నిర్వహించారని ఆరోపించారు. గత నెల రోజులుగా టెండర్లలో అవకతవకలు జరుగుతున్నాయని పలుమార్లు హెచ్చరించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు విమర్శించారు.టెండర్లకు సంబంధించి మే 19న తొలి నోటిఫికేషన్,జూన్ 6న రెండోసారి వేలం, జూన్ 9న మూడోసారి నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొంటూ,అనంతరం జూన్ 19న టెండర్ వేలం నిర్వహిస్తామని ప్రకటించి ప్రజలను,కాంట్రాక్టర్లను గందరగోళానికి గురి చేశారని ఆరోపించారు.టెండర్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా నిర్వహించకుండా, సొంత వ్యాపారంలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రశ్నించారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి,వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

## జడ్చర్ల శ్రీకృష్ణ యాదవ యూత్ అధ్యక్షుడిగా అమరేందర్ యాదవ్ ఎన్నిక

- యాదవ సంఘం సమావేశంలో నూతన కమిటీ ఎంపిక



జడ్చర్ల, జూన్ 19 ( ప్రజా జ్యోతి ) జడ్చర్ల మండల శ్రీకృష్ణ యాదవ యూత్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన అమరేందర్ యాదవ్‌ను నియమించినట్లు అఖిల భారత యాదవ సంఘం జడ్చర్ల అధ్యక్షుడు విశ్వేశ్వర్ యాదవ్ ప్రకటించారు. జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో శ్రీకృష్ణ యాదవ సంఘం యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడిగా అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నరేష్ యాదవ్, కోశాధికారిగా పెద్దగొల్ల సాయి యాదవ్‌లను ఎంపిక చేశారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా యాదగిరి యాదవ్, రుచిత్ యాదవ్, మల్లేష్ యాదవ్, పవన్ యాదవ్, వరుణ్ ఆనంద్ యాదవ్‌లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా రాజు యాదవ్, కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్, సాయి ప్రణవ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్‌లను నియమించారు. ఇతర సభ్యులుగా శ్రీనివాస్, నర్సిములు, సంతోష్ యాదవ్, దిలీప్, రమేష్, శివకుమార్, నవీన్ యాదవ్, ఉదయ్, తేజ, సాయి తేజ, మహేష్, కళ్యాణ్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సంఘం నాయకులు అభినందించి, యాదవ యువత సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారికి అభినందనలు

- - విద్యా రంగ అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న డీఈవోకు ప్రశంసలు



మహబూబ్‌నగర్, జూన్ 19 (ప్రజాజ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) విజయ కుమారి విద్యా రంగ అభివృద్ధి, అకాడమిక్ అంశాల బలోపేతం, జిల్లాలోని వివిధ విద్యా సంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ, అంకితభావం మరియు సమర్థవంతమైన పరిపాలనకు అన్నివర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారని ఆల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ (ఏఐఎంఎస్‌సీ) పేర్కొంది. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకుడు ఎం.డి. ఖాజా సిద్దిక్ విడుదల చేసిన ప్రకటనలో, జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు సంబంధించిన అంశాలపై డీఈవో విజయ కుమారి తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని తెలిపారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాలల పనితీరు, విద్యా నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు విజయ కుమారి వంటి సమర్థవంతమైన జిల్లా విద్యాశాఖాధికారి ఉండటం గర్వకారణమని పేర్కొన్న ఆయన, ఆమె పర్యవేక్షణ, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యంతో జిల్లా విద్యారంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాభివృద్ధికి ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ బలోపేతం





- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

నాగర్ కర్నూల్ : జూన్ 19 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహిళల భద్రత భరోసా కేంద్రం,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,నిర్మాణాలకు కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో ప్రభుత్వ భూమిని శుక్రవారం కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయడంతోపాటు మహిళలు,చిన్నారుల భద్రతకు సంబంధించిన సేవలను విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,భరోసా కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసిందని అన్నారు.ప్రతిపాదించిన స్థలంలోని భౌగోళిక పరిస్థితులు,రహదారి అనుసంధానం,భూమి విస్తీర్ణం,ప్రజలకు అందుబాటులోఉండే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం నిర్మాణానికి అవసరమైన భూమి విస్తీర్ణంపై అధికారులతో చర్చించిన కలెక్టర్ అట్టి స్థలం వివరాలను సమర్పించాలని సర్వే నంబర్లు, ప్రభుత్వ యాజమాన్య హక్కులు,భూమి విస్తీర్ణం, హద్దులు,సరిహద్దుల వివరాలను త్వరితగతిన అందించాలని,నిర్మాణాలకు అవసరమైన మేర ప్రభుత్వ భూమిని గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నాగర్ కర్నూల్ పట్టణం జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీ రోజు రోజుకూ అధికమవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించ వచ్చని పేర్కొన్నారు.రహదారి భద్రతా చర్యలు,ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఇక భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా మహిళలు,చిన్నారులు,లైంగిక వేధింపులు,గృహ హింస వంటి సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులకు ఒకేచోట సమగ్ర సహాయ సేవలు అందుబాటులోకి రానున్నాయని కౌన్సెలింగ్, న్యాయ సహాయం,వైద్య సేవలు,పోలీసు సహకారం వంటి సేవలను సమన్వయంతో అందించేలా భరోసా కేంద్రం పనిచేయనుందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు తగినంత స్థలం కేటాయించాలని, అవసరమైన వసతుల కల్పనకు అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేసి,ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ ప్రజా భద్రత,మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు.స్థల పరిశీలన కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర,అదనపు కలెక్టర్ అమరేందర్,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,ఆర్.డి.ఓ సురేష్ బాబు,తహసిల్దార్ తబితా రాణి,రెవిన్యూ అధికారులు,పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: మేకల ఆంజనేయులు



చిన్నంబావి, జూన్ 19 (ప్రజాజ్యోతి) తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 20న జరిగే బహిరంగ సభకు మండలంలోని వ్యవసాయ కూలీలు, రైతులు, గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాలకు చెందిన శ్రామికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కారణంగా రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఉపాధి అవకాశాల కొరత, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వల్ల శ్రామిక వర్గాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలు, ఉపాధి హామీ పథకంలో పనిదినాల పెంపు, సామాజిక భద్రత కల్పించడం, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం రాష్ట్ర మహాసభల ప్రధాన లక్ష్యమని మేకల ఆంజనేయులు స్పష్టం చేశారు.అందువల్ల మండలంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జేపీఎన్‌సీఈలో నేడు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంజినీరింగ్ విద్యాభివృద్ధికి చిరునామాగా నిలిచిన జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (జేపీఎన్‌సీఈ)లో శనివారం సాయంత్రం 4 గంటలకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ హైదరాబాద్ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేయనున్నారు. జేఎన్‌టీయూ కాకినాడ మాజీ ఉపకులపతి, జేపీఎన్‌సీఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ డా. జి. తులసీరాందాస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. వివిధ ఇంజినీరింగ్, సాంకేతిక విద్యా కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచే గ్రాడ్యుయేషన్ డే, ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ, వృత్తి రంగాల్లోకి అడుగుపెట్టే వారి భవిష్యత్ ప్రయాణానికి మార్గదర్శకంగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. మూడు దశాబ్దాలుగా నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ వేలాది మంది ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులను దేశ విదేశాలకు అందించిన జేపీఎన్‌సీఈ, మహబూబ్‌నగర్ ప్రాంతంలో ఇంజినీరింగ్ విద్యకు దిక్సూచిగా నిలిచిందని కళాశాల చైర్మన్ కే.ఎస్. రవికుమార్ తెలిపారు. విద్యతో పాటు విలువలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ఉత్తమ మానవ వనరులను తీర్చిదిద్దడంలో కళాశాల కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

